క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీఎస్ఎస్‌పీడీసీఎల్–11కేవీ ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఏడీఈ విజయభాస్కర్ అన్నారు. వైఎంసీఏ ఫీడర్ పరిధిలో నారాయణగూడ బ్లెడ్ బ్యాంక్, లింగంపల్లి వాటర్‌వర్క్స్, రాఘవేంద్రస్వామి దేవాలయం, నుపతుంగ కాలేజ్ తదితర ప్రాంతాల్లో 9.30 గంటల నుంచి 11.30 వరకు, బసంత్‌కాలనీ ఫీడర్ పరిధిలో లింగంపల్లి వైశ్యహాస్టల్, వెంకటరమణ థియేటర్, జైన్‌మందిర్, కాచిగూడ క్రాస్‌రోడ్స్ తదితర ప్రాంతాల్లో 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, శంకర్‌మట్ ఫీడర్ పరిధిలో నల్లకుంట, అమర్ వెటర్నరీ ఆసుపత్రి, మాతృశ్రీ స్కూల్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 గంటల వరకు, నల్లకుంట ఫీడర్ పరిధిలో విజయాబ్యాంక్, భారతీ ఇన్‌స్టిట్యూట్, తిలక్‌నగర్ రోడ్డు, ఫీవర్ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

అనాథ విద్యార్థులకు చేయూతనందించాలి



నల్లకుంట: అనాథ విద్యార్థులకు చేయూతను అందించేందుకు మానవతావాదులు ముందుకు రావాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంస్థ (టీబీఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కె.సురేశ్‌చందర్‌రావు కోరారు. టీబీఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నల్లకుంట టీఆర్టీ కాలనీలోని స్ఫూర్తి బాయ్స్‌హోమ్(అనాథ విద్యార్థుల గృహం)లో విద్యార్థులకు అల్పాహారం, పండ్ల వితరణ చేశారు. దీనికి హాజరైన సురేశ్‌చందర్‌రావు విద్యార్థులు, సిబ్బందికి అల్పాహారం అందజేశారు. సీహెచ్. మురళీకృష్ణ, బాయ్స్‌హోం వ్యవస్థాపకుడు దిలీప్, ఉపాధ్యాయులు హైమావతి పాల్గొన్నారు.

డ్రైనేజీ పైపులైన్ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్‌లో నూతనంగా డ్రైనేజీ పైపులైన్ పనులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సురేందర్, సీనియర్ నాయకులు మనోహర్‌సింగ్, మహ్మద్ ఖదీర్, అబ్బూ, సత్యనారాయణ, ఖలీల్, శ్రీను తదితరులున్నారు.

కిషన్‌శర్మకు సత్కారం



సత్కరిస్తున్న ఎమ్మెల్సీ బండా ప్రకాష్‌ముదిరాజ్

కాచిగూడ: బోనాల వేడుకలను పురస్కరించుకుని రవీంద్రభారతిలో నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో సెంట్రల్ పీస్ కమిటీ ఆల్ జోన్స్ అధ్యక్షుడు శ్రీకిషన్‌శర్మను శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బర్కత్‌పురకు చెందిన సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్‌జోన్ అసిస్టెంట్ సెక్రటరీ ఎన్.శరత్‌శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు శ్రీకిషన్ శర్మను కలిసి పూలబోకేను అందజేసి సత్కరించారు. పీస్ కమిటీ ప్రతినిధులు ఎస్.నారాయణరెడ్డి, డాక్టర్ మజారోద్దీన్, తేజో కుమారి, సంపత్, తోషినివాల్ తదితరులున్నారు.

‘మోదీ పాలనలో దేశాభివృద్ధి’

నల్లకుంట: మోదీ పాలనలో దేశాభివృద్ధి జరుగుతుందని కేరళ బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు బిందు అన్నారు. తొమ్మిదేళ్లపాలన పూర్తయిన సందర్భంగా పార్టీ పిలుపు మేరకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్లకుంట ఫీవర్ చౌరస్తా నుంచి బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. దీనికి హాజరైన బిందు స్థానిక కార్పొరేటర్ అమృతతో కలిసి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. మాజీ కార్పొరేటర్ వనం రమేశ్, నాయకులు రమణానాయుడు, ఎంబీ కిశోర్‌కుమార్, కేజే బాబు, మల్లికార్జున్, ప్రశాంత్ జోషి, ఇర్ఫానా సుల్తానా, నీరజ తదితరులున్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



రాంనగర్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ



సాయి గాయత్రీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

అంబర్‌పేట/ ముషీరాబాద్ జోన్ బృందం: బాగ్‌లింగంపల్లిలో జరిగిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీమంత్రి, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్.వేణుగోపాలచారి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, చిక్కడపల్లి సీఐ సంజయ్‌కుమార్, ముఠా జైసింహ, ఆలయ వైస్ చైర్మన్ గంగారెడ్డి, ధర్మరాజుగౌడ్, ప్రకాష్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ ముషీరాబాద్ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్‌యాదవ్, అంజియాదవ్ తదితరులున్నారు.

- ముషీరాబాద్‌ఎమ్మెల్యే ముఠా గోపాల్, సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, ముషీరాబాద్ డివిజన్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్ తదితరులున్నారు.
- అంబర్‌పేట నియోజకవర్గం వ్యాప్తంగా సాయిబాబా ఆలయాలు, విద్యా సంస్థల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌లు హాజరయ్యారు.
- మల్లికార్జున్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో జరిగిన వేడుకలకు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కె.పద్మావతిరెడ్డి, పులి జగన్‌లతో పాటు పలువురు సీనియర్ నాయకులు హాజరయ్యారు.
- డీడీ కాలనీ సాయిబాబా ఆలయంలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.
- గోల్నాక అన్నపూర్ణనగర్‌లోని సాయిబాబా ఆలయంలో కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, అమృతలు హాజరయ్యారు.



సాయిబాబా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఎస్.వేణుగోపాలచారి



బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు తదితరులు



ముషీరాబాద్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్‌ముదిరాజ్



సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్



అంబర్‌పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌లు



మల్లికార్జున్‌నగర్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి



గోల్నాకలో కార్పొరేటర్లు లావణ్య, అమృతలు



డీడీ కాలనీలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి మహమూద్ అలీ



కాచిగూడ: గోల్నాక డివిజన్ చాదర్‌ఘాట్ చౌరస్తాలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారిని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆరెల్లి అంజయ్య ఆహ్వానం మేరకు హోంమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ చైర్మన్, సురేందర్‌లు సత్కరించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

కాచిగూడ: నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ ఇండియా ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ విమలారెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు, నిరుద్యోగులు ఈనెల 19 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. వివరాలకు 7893141797 నంబరును సంప్రదించాలని కోరారు.

ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

కాచిగూడ: ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ ఆరోపించారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నా.. ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఓ ప్రకటనలో విమర్శించారు. స్కూళ్లలోనే యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ కొనుగోలు చేయాలనే నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రూ.45 లక్షలతో సీసీరోడ్డు పనులు



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ లావణ్య

కాచిగూడ: గోల్నాక డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్‌లో రూ.45 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇప్పటికే కోట్లాది రూపాయలతో గోల్నాక డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకుంటున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. సీసీ రోడ్డు పనులను నాణ్యతప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. అనతంరం నెహ్రూనగర్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల నేపథ్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ డీఈ ప్రవీణ్, ఎలక్ట్రికల్ డీఈ రమణారెడ్డి, ఏఈ విజేందర్, వాటర్‌వర్క్స్ ఏటీఓ గురునాథ్, ఏఈ శేఖర్, బీఆర్ఎస్ నేతలు భరత్, రాము, రాజు, రంజిత్‌రెడ్డి, విశ్వనాథ్, వెంకటేష్, సంతోష్, నిరంజన్, లక్ష్మి తదితరులున్నారు.

‘ఉపా’ కేసును ఎత్తివేయాలి



ఎంసీపీఐ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతున్న గాదగోని రవి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ములుగుజిల్లా తాడ్వాయిలో పెట్టిన ‘ఉపా’ కేసును ఎత్తివేయాలని ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో 11 వామపక్ష కమ్యూనిస్టు పార్టీలతో సమావేశం నిర్వహించారు. గాదగోని మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న మౌలిక సమస్యలపై ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. పోడు రైతులకు హక్కు పత్రాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ.. త్వరలో ఐక్య ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. సీపీఎం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, వివిధ సంఘాల నాయకులు హన్మేష్, మురహరి, జానకీరాములు, మహేష్, వనం సుధాకర్, తుకారాంనాయక్‌లు పాల్గొన్నారు.

రామారావు సుందరకాండ తెలుగింట్లో సుప్రసిద్ధం



స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

చిక్కడపల్లి: సుందరదాసుగా పిలవబడే ఎంఎస్ రామారావు తెలుగులో సుందరకాండ గానం చేసి ప్రతి తెలుగువారి ఇంట్లో ప్రసిద్ధులయ్యారని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ అన్నారు. ఎంఎస్ రామరావు 102వ జయంతి సోమవారం చిక్కడపల్లి వివేక్‌నగర్ ఎంఎస్ రామారావు వీధిలో ఎంఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్.పి.శ్రీనివాస్ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎంఎస్ రామారావు తొలి తెలుగు సినీ నేపథ్య గాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. 10 మంది పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులను ప్రదానం చేశారు. విశ్రాంత న్యాయమూర్తి కిరణ్, తిరుమల బ్యాంక్ చైర్మన్ చంద్రశేఖర్, బీజేపీ నాయకులు వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, శ్రీకాంత్, స్థానికులు రమేష్, కృష్ణ తదితరులున్నారు.

కారు అద్దాలు ధ్వంసం.. కేసు నమోదు



చిక్కడపల్లి: ఓ వ్యక్తి కారు అద్దాలు ధ్వంసం చేసిన ఘటన చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దోనేటి సత్యం అనే వ్యక్తి కారు అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా.. సోమవారం బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సన్మానం



పుట్ట యాదగిరిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: మేదర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పుట్ట యాదగిరి నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఘనంగా సత్కరించారు. మేదరులకు లక్ష రూపాయల సబ్సిడీ లోన్‌లు అందజేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ముఠా జైసింహ, రాంబాబుయాదవ్, కె.అరుణ్, సయ్యద్ ఏజాజ్‌హుస్సేన్, నవీన్‌కుమార్, మేదర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సత్తయ్య, తుమ్మల శ్రీనివాస్ తదితరులున్నారు.

న్యూ రామాలయంలో చండీహోమం



నల్లకుంట: ఆషాడమాసం పౌర్ణమిని పురస్కరించుకుని న్యూ నల్లకుంటలోని సీతారామాంజనేయ సరస్వతి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఈ సందర్భంగా ఉదయం సరస్వతిమాతకు అభిషేకం కావించిన అర్చక స్వాములు అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో వేదమంత్రోచ్ఛరణల మధ్య చండీహోమం నిర్వహించారు. నవధాన్యాలు, నూతనవస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు హోమంలో వేసి ఆవునెయ్యితో పూర్ణాహుతి కావించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన వితరణ చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కాచిగూడ: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని కాచిగూడ రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాంపై గుర్తుతెలియని వ్యక్తి (45) మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక చెవి కమ్మలు చోరీ..

కాచిగూడ: ఓ బాలిక చెవి కమ్మలు చోరీకి గురైన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. జోగులాంబ గద్వాల్ జిల్లా, మావనంపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ నర్సమ్మ తమ పిల్లలను కీసరలోని గురుకుల పాఠశాలలో చేర్పించడానికి రైలులో ఆదివారం రాత్రి కాచిగూడకు చేరుకుంది. రైల్వే స్టేషన్‌లో రాత్రి పడుకోగా ఆమె కూతురు (12) చెవికి ఉన్న 2 గ్రాముల బంగారు కమ్మలను దుండగుడు దొంగిలించాడు. నర్సమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రచయితలు నిరంతరం చైతన్యవంతులై ఉండాలి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నందిని సిధారెడ్డి

చిక్కడపల్లి: నిరంతరం చైతన్యవంతంగా ఉన్న వారే ఉత్తమ సాహిత్యం వెలువరించగలరని సాహిత్య అకాడమీ పూర్వ చైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం త్యాగరాయగానసభలోని కళాసుబ్బారావు కళావేదికపై గానసభ ఆధ్వర్యంలో వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సప్తాహంలో భాగంగా ఆయన రచించిన ‘దిక్కులేనోడు నాటకం’ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. సిధారెడ్డి మాట్లాడుతూ.. ఒక రచయిత రచనలపై ఏడు రోజుల కార్యక్రమం జరపాలంటే అంత సాహితీ సంపద ఉండాలని అంతటి గొప్ప వ్యక్తి ఇనాక్ అని కొనియాడారు. సాహితీవేత్త కోయ కోటేశ్వరరావు, గానసభ కళా జనార్ధమూర్తి, ఆచార్య అరుణకుమారి, డాక్టర్ అనంతపద్మనాభరావు, బండి శ్రీనివాస్, బాల సుష్మ తదితరులున్నారు.

‘వైశ్య లైమ్‌లైట్’ అవార్డు ప్రదానం



అవార్డు అందుకుంటున్న ఎల్గోయి సతీష్ కుమార్

కాచిగూడ: ప్రముఖ సంఘసేవకులు ఎల్గోయి సతీష్ కుమార్ వైశ్యులకు అందజేసే ప్రతిష్టాత్మక ‘వైశ్య లైమ్‌లైట్ అవార్డు’ను అందుకున్నారు. మోస్ట్ పాపులర్ వైశ్యమెన్ విభాగంలో ఆన్‌లైన్ ఓటింగ్ నిర్వహించి తద్వారా మొదటి 10 మందిని ఎంపిక చేసి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఎమ్మెల్యే గణేష్‌గుప్తా, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, సినీహీరో సుమన్, దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, కె.దామోదర్ గుప్తా చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. సోమవారం వీబీజీ వ్యవస్థాపకులు మడిపడిగ రాజు, జీవీబీఎల్ సీఈఓ రాజశేఖర్, వనపర్తి రమేష్, ప్రభాకర్‌గుప్తాలు కలిసి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

డాక్టర్ కె. లక్షణ్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



వేంకటేశ్వరస్వామి దేవాలయంలో లక్ష్మణ్ దంపతులు



ఇండియన్ రైల్వే టికెట్ స్టాఫ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో..

అంబర్‌పేట/ ముషీరాబాద్ జోన్ బృందం: బీజేపీ రాజ్యసభ ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ పుట్టినరోజు సందర్భంగా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు, కార్పొరేటర్లు పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల అన్నదాన వితరణ చేయడంతో పాటు పేదలకు వస్త్రాలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

రేషన్ దుకాణాల్లో నిత్యావసరాలను పంపిణీ చేయాలి

ముషీరాబాద్: రేషన్ దుకాణాల్లో నిత్యావసర సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ.. ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ), ప్రగతి శీల యువజన సంఘం(పీవైఎల్) సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర పౌర సరఫరాల భవన్‌ను ముట్టడించారు. రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన కార్యకర్తలు డిమాండ్లతో కూడిన ప్లకార్డులతలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పీఓడబ్ల్యూ, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు స్వరూప, సీ.హెచ్.శిరోమణి, కె.కాశీనాథ్, కె.ఎస్.ప్రదీప్‌లు మాట్లాడారు. గత ప్రభుత్వాలు తెల్లరేషన్ కార్డుదారులకు 9 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారన్నారు. ప్రస్తుతం వాటన్నింటినీ రద్దుచేసి బియ్యానికే పరిమితం చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను ప్రజలు భరించే స్థితిలో లేరన్నారు. నిత్యావసరాలను పంపిణీ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. పీవైఎల్, పీఓడబ్ల్యూ నాయకులు జయ, కిషన్, గోదావరి, జాన్సీ, ఈశ్వర్, రాకేష్, లలిత, ప్రతాప్, వరలక్ష్మి, లక్ష్మీబాయి, బుచ్చిరాజు, భూషణ్, కృష్ణ, నాగమణి, సౌజన్య, శారధ, మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

